# హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతికి ఘన స్వాగతం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** హకీంపేట్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఘన స్వా గతం లభించింది. శీతాకాల విడిది కోసం నగరంలోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి చేరుకోవటానికి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. దీనికి ముందుగా మేడ్చల్ జిల్లా హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్ర పతికి స్వాగతం పలకటానికి రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, రాష్ట్రమంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధరరెడ్డిలు ముందుగా స్వాగతం పలికారు. ఆ తరువాత రాష్ట్రపతి


రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ మనుచౌదరి తదితరులు

ద్రౌపదిముర్ము బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ప్రత్యేక వాహనంలో బయలు దేరారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త

## అన్నంలో రాళ్లు వస్తున్నాయ్

**అపరిశుభ్రంగా డైనింగ్ రూమ్**
**బెడ్లు, బాత్‌రూమ్‌లు అధ్వానం**
**శామీర్‌పేట గురుకుల పాఠశాలలో**
**సమస్యలపై బిజెపి నేతల ఆందోళన**


4

# హమ్మయ్య..


పరిగి నియోజకవర్గంలో పోలింగ్ పర్యవేక్షిస్తున్న ఎస్పీ స్నేహ మెహ్రా


పరిగి నియోజకవర్గంలో పోలింగ్ పర్యవేక్షిస్తున్న కెలక్టర్ ప్రతీక్ జైన్

**ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు**

**ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం**

**సిఎం సొంత జిల్లా అవ్వడంతో ఆది నుంచి హై అలర్ట్**

**ఫలించిన కలెక్టర్, ఎస్‌పి పగడ్బందీ వ్యూహం**

**చివరి విడతలో 83.56 శాతం పోలింగ్ నమోదు**

**22న కొలువుదీరనున్న సర్పంచ్‌లు?**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సిఎం, స్పీకర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు కత్తిమీద సాములా ఉంటాయని అంతా భావించారు. కానీ ఎక్కడా లేని విధంగా ప్రశాంతంగా, విజయ వంతంగా పూర్తి చేశారు. జిల్లాలో మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిం చారు. తొలి రెండు దశలు పోలింగ్ పూర్తిగా ప్రశాం తంగా జరిగాయి. చివరి రోజు పరిగి సెగ్మెంట్‌లో ఒకచోట ఘర్షణ వాతావరణం నెలకొనగా అధికా రులు పరిస్థితిని చక్కదిద్దారు. పంచాయతీ ఎన్నికల కోసం నవంబరు చివరి వారం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా పోలీస్ కొత్త బాస్ స్నేహ మెహ్రా పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. తమ పరిధిలోని శాఖల అధికారులను ఎన్నికల నిర్వహణకు సమాయత్తం చేశారు. జిల్లాలో మొత్తం 594 జీపీలలో ఇది వరకే 72 మంది ఎన్నిక ఏకగ్రీవం అవ్వగా అందులో తాండూరు నుంచి అత్యధికంగా 26 మంది, పరిగిలో 18 మంది, వికారాబాద్‌లో 16, కొడంగల్‌లో 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన చోట్ల పోలింగ్ జరిగింది. కొత్త సర్పంచ్‌లు ఈనెల 22న కొలువుదీరనున్నారని అధికారవర్గాల సమాచారం. అయితే, డిసెంబరు 20న బాధ్యతలు స్వీకరించాలని ముందుస్తుగా నిర్ణయించినా చివరి నిముషంలో రెండు రోజుల పాటు వాయిదా పడింది. తొలి విడత ఎన్నికల్లో తాండూరు, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. రెండో విడత వికారాబాద్, నవాబ్‌పేట, మోమిన్‌పేట, ధారూరు, మర్పల్లి, కోటపల్లి, బంట్వారం మండలాల్లో పోలింగ్ జరగ్గా, చివరి విడత బుధవారం పరిగి, పూడూరు, దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో నిర్వహించారు. 83.56 పోలింగ్ నమోదైంది.

చివరి దశ ఎన్నికల్లో బుధవారం పరిగి నియోజకవర్గంలోని మాదారం గ్రామంలో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పోలీసులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి సద్దుమణిగింది. జిల్లాలో ఎక్కడా పోలింగ్ ఆగిపోలేదు. కౌంటింగ్‌కు కాస్త ఆలస్యం జరిగినా రాత్రి వరకు ఫలితాలు వెలువడ్డాయి. మరోవైపు మైక్రోఅబ్జర్వర్ల ద్వారా ఎన్నికల పర్యవేక్షణ జరిగింది.

కలెక్టర్ ప్రతీక్ జైన్ ముందు చూపుతో ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులను సమన్వయపరిచారు. ఎస్పీ స్నేహ మెహ్రా కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పోలీసులను అప్రమత్తం చేశారు. ఈ ఎన్నికల సందర్భంగా 1100 మంది పోలీసు సిబ్బందిని కిందిస్థాయి అధికారుల పర్యవేక్షణపై ఎస్పీ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. కలెక్టర్, ఎస్పీ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించారు. ఉన్నతాధికారులు దాదాపు అన్ని మండలాల్లో పర్యటించం విశేషం. సమస్యాత్మక గ్రామాలపై పోలీసు అధికారులు దృష్టి పెట్టారు. పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ మెహ్రా సందర్శించారు. ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేశారు. డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

**ఈ నెలలోనే జెడ్పీ నోటిఫికేషన్?**

ఇలా ఉండగా పంచాయతీ ఎన్నికల ఘట్టం ముగియడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అయితే, త్వరలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇదేనెల చివరి వారంలో షెడ్యూల్ విడుదల చేయొచ్చని భావిస్తున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే కిందిస్థాయి ఉద్యోగులు కాస్త ఆందోళన చెందుతున్నారు.


పరిగిలో ఓటు హక్కు వినియోగించుకోవ టానికి క్యూ కట్టిన మహిళలు

**మహిళా సిబ్బందికి తప్పని తిప్పలు**

ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి తగిన వసతులు కరువైనట్లు సమాచారం. చాలాచోట్ల రాత్రిపూట మహిళా ఉద్యోగులు అసౌకర్యానికి గురైనట్లు తెలిసింది. టాయిలెట్లు, దోమలబాధ, మంచినీటి కొరత వంటి సమస్యలతో సతమతమైనారు. అంతేకాకుండా విధులు ముగిసిన తర్వాత ఇళ్లకు చేరేందుకు సరైన రవాణా సౌకర్యం లేక నానా అగచాట్లు పడ్డారు. కొంతమంది సొంత వాహనాలపై ఇళ్లకు చేరుకున్నారు.

# కాంగ్రెస్ మద్దతుదారుల ఆధిపత్యం

## - రంగారెడ్డిలో గట్టిపోటీ ఇచ్చిన బిఆర్ఎస్


మాడ్గుల మండలం కొల్కులపల్లిలో అభిమానులకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జిల్లాలో మూడు విడతలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల హవా కొనసాగింది. తొలి విడతలో అత్యధిక పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచ్లుగా విజయం సాధించారు. మొదటి విడతలో మొత్తం 174 పంచాయతీలకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 6 పంచాయతీలు, 190 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.మరో 6 పంచాయతీల్లో సర్పంచ్,190 వార్డుస్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో మిగిలిన 168 సర్పంచ్, 1340 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ పదవుల కోసం 640 మంది, వార్డుమెంబర్ల కోసం 3,538 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. జిల్లాలోని షాద్‌నగర్ నియోజక వర్గంలోని 6మండలలోతో పాటు శంషాబాద్ మండలంలో ఎన్నికలు జరిగాయి. మొదటి విడుతలో మొత్తం 174 గ్రామ పంచాయతీలకుగాను కాంగ్రెస్ పార్టీ 103 స్థానాలను

మిగతా 2లో


మాడ్గుల మండలం అన్నబోయినపల్లిలో సర్పంచ్‌గా విజయం సాధించిన భాస్కరరెడ్డి అభిమానులకు అభివాదం చేస్తున్న దృశ్యం

## జిల్లాలో 81.54 శాతం పోలింగ్

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జిల్లాలో మూడవ విడత పల్లె పోరు ముగిసింది. 163 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా 559 మంది సర్పంచ్ అభ్యర్థులు, 1,448 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీ చేశారు. దీంతో జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి

మిగతా 2లో


పోలింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి


వృద్ధురాలైన తల్లిని పోలింగ్ బూత్‌కు తీసుకెళుతున్న దృశ్యం


ఫలితం ప్రకటించిన అనంతరం మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లిలో అభిమానులకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు రాధారమేష్ రెడ్డి


ప నుల ను పరిశీలిస్తున్న టిజిఐఐసి చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్

## ఎడ్యుకేషన్ హబ్ పనుల్లో వేగం పెంచండి

**దుద్యాల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వికారా బాద్ జిల్లా దుద్యాల్ మండలంలోని హకీంపేట్ గ్రామ శివారులో ఏర్పాటు అవుతున్న మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ ప ను ల ం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి పరిశీలిం చారు. ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అలాగే ఎక్కడెక్కడే ఏఏ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు అనే సంబందిత మ్యాప్ ను పరిశీ లించారు. రేడియల్ రోడ్డుకి కనెక్ట్ అయి శంషాబాద్, షాబాద్, పరిగి మీదుగా హకీంపేట్ ఇండస్ట్రియల్ కారిడార్ మీదుగా నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని చంద్రవంచ వరకు ఆరు లైన్ల రోడ్డుకు ప్రతిపాదనలు ఉన్నాయని కలెక్టర్ టిజిఐఐసి సీఎస్ కు వివరించారు. మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ క్యారిడార్, ఎడ్యుకేషల్ హబ్ లకు సరిపడే 220 కె.వి సబ్ స్టేషన్ ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని వి ద్యుత్ అధికారులు ఆదేశించారు. అత్యంత ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఎడ్యుకేషన్ హబ్ ప నులో వేగం పెంచాలని సూచించారు. చేపట్టిన ప నుల్లో పూర్తి స్థాయి నాణ్యత కల్గి ఉండాలని సూచించారు. విద్యా సంస్థలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికా బద్ధంగానే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. పరిశ్రమలకు రోడ్డు సౌకర్యం ముందుగా ఏర్పా టు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్. కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ కవిత పాల్గొన్నారు.

# గ్రేటర్ వెబ్‌సైట్‌లో కొత్త వార్డులు, మ్యాప్‌లు

**అభ్యంతరాల స్వీకరణకు రెండురోజుల గడువు**

**జిహెచ్ఎంసికి హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** వార్డుల పునర్వి భజన ముసాయిదాపై అభ్యంతరాలు, సలహాలను స్వీకరణ గడువు బుధవారం సాయంత్రంతో ముగుస్తుం డటంతో హైకోర్టు పిటిషనర్ అభ్యర్తన మేరకు మరో రెండు రోజుల గడువును పెంచినట్లు తెలిసింది. దీంతో ఈ నెల 10వ తేదీ నుంచి డీలిమిటేషన్ పై సర్కిల్, జోన్లు, ప్రధాన కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం అయిదు గంటల వరకు అధికారులు అభ్యంతరాలు, సలహాలను స్వీకరించనున్నారు. జనాభా సంఖ్యతో పాటు వార్డుల వారీగా మ్యాప్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని హైకోర్టు జీహెచ్ఎంసీని ఆదేశించించింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్ లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు విన్పించగా, డెడ్ లైన్ దగ్గర పడుతుం డటంతో రెండు రోజులకు మించి ఎక్కువ పొడిగించలేమన్న హైకోర్టు స్పష్టం చేసినట్లు సమాచారం. మూడు రోజులు ఇవ్వాలని పిటిషనర్ల న్యాయవాదులు అభ్యర్థించగా, రెండు రోజులు సరిపోతుందన్న హైకోర్టు సూచించినట్లు సమాచారం. చివరి రోజుగా భావించిన బుధవారం సాయంత్రం వరకు అన్ని సర్కిళ్లు, జోన్లు, ప్రధాన కార్యాలయంలో వేల సంఖ్యలో అభ్యంతరాలు వచ్చాయి.

**వారం రోజుల్లో 5,905 అభ్యంతరాలు..**

వార్డుల విభజనపై బుధవారం 1283 ఫిర్యాదులు రాగా గత వారంరోజుల్లో 5905 అభ్యంతరాలను జిహెచ్ఎంసి స్వీకరిం చింది. ఇప్పటి వరకు స్వీకరించిన అభ్యంతరాల్లో ఎక్కువగా వార్డులకు కొత్త పేర్లను పెట్టడటం, సరిహద్దులకు సంబంధిం చివి అధికంగా వచ్చినట్లు సమాచారం. అలాగే పునర్విభ జించిన వార్డులు కాకుండా కొత్త వార్డులను ఏర్పాటు చేయాలని ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. అలాగే




అభ్యంతరాల్లో కొన్ని జోన్ల పునవ్యవస్థీకరణ, సమీప జోన్లలో విలీనం వంటి అంశాలకు సంబంధించినవి ఉన్నట్లు సమా చారం. అలాగే వార్డుల పునర్విభజనకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలను డిస్పోజ్ చేసేందుకు వీలుగా జోన్ల వారీగా అయిదుగురు అధికారులతో కూడిన కమిటీలు వేశారు. ఈ కమిటీలు ఇప్పటికే పని మొదలు పెట్టగా ఇప్పటివరకు వచ్చిన మొత్తం ఆర్జీలను రెండు రోజుల్లో పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించినట్లు సమాచారం.



## శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో విలీనం చేయవద్దు

**శంషాబాద్ జెఏసి డిమాండ్**

**రంగారెడ్డి, (శంషాబాద్) డిసెంబరు 17 (ప్రభాతవార్త) :** శంషాబాద్ మున్సిపాలిటీ చార్మి నార్ జోన్‌లో విలీనం చేయవద్దని శంషాబాద్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో శంషాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ముందుగా. అనంతరము హైవేపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రాస్తారోకతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శంషాబాద్ ను సపరేట్ జోన్ గానే ప్రకటించాలని కోరారు. ప్రకటన లేనిచో రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉధృతత చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు ఉండాలంటే శంషాబాద్ జోన్ గానే ప్రకటించాలని అధికారులను కోరారు. పేద నుంచి ధనికుల వరకు శంషాబాద్ రహదారి సౌకర్యం బస్సు మార్గం నుంచి విమానం మార్గం శంషాబాద్ లోనే అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. అధికారులు వెంటనే శంషాబాద్ జోన్ గా ప్రకటించాలని లేనిచో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ శంషాబాద్ కొనముల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, మడ పతి పరమేశ్వరి, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌ను రెండు డివిజన్లుగా చేయండి

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీలో విలీనమైన ఘట్‌కేసర్‌ను రెండు డివిజన్లుగా విభజించాలని మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ బుధవారం ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ పంజాల రాజేశ్‌గౌడ్‌ను కలిసి మొదటి వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసి అధికారులు ఘట్‌కేసర్ మున్సిపాలిటీని రెండుగా చేసి ఘట్‌కేసర్ డివిజన్ 6, ఎదులాబాద్ డివిజన్ 7 పేర్లతో కొత్త డివిజన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణం విస్తీర్ణంలో పెద్దగా ఉండటంతో రైల్వేగేటు అవతల, ఇవతల చాలా కాలనీలు ఉన్నందున రెండు డివిజన్లుగా చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. శివారెడ్డిగూడ, మైసమ్మగుట్టకాలనీ, ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సీనగర్ పరిసర కాలనీలను కలిపి ఒక డివిజన్‌గా రైల్వేగేటు అవతల ఉన్న బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, గాంధీనగర్, గుంటిగూడెం, పడమటిసాయిగూడెం, కొండాపూర్‌లను కలిపి మరొక డివిజన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సరిహద్దులు, పరిపాలనా పరంగా సౌలభ్యంగా ఉంటుందని మల్లేశ్ డీసీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు మోత్కుపల్లి శ్రీనివాస్, గంగారం అంజయ్య, బొడ్డు నర్సింగ్‌రావు, కడుపొల్ల రాజులు ఉన్నారు.


సర్కిల్ డిసి రాజేశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ మల్లేశ్

## ఎవరెన్ని వేషాలు వేసినా పట్టించుకోం

**ప్రతిపక్షాల ఎత్తుగడలను తిప్పికొడుతూనే ఉంటాం**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


బిఆర్ఎస్ నాయకు శ్రీశైలం తదితరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్య పడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం ఎలికట గ్రామానికి చెందిన ముఖ్య బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీశైలం తదితరులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏలికట్ట కాంగ్రెస్ నాయకులు బుద్దా నర్సింహ, గున్న శర్వలింగం, రాజు హాజరు కాగా వార్డ్ మెంబర్స్ పిట్టెల కమలమ్మ బోనయ్య, గోనెల రాము, గుల్లే ప్రమీల, భవాని మాత టెంపుల్ మాజీ చైర్మన్ గుల్లే కృష్ణయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో కలవడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎవరెన్ని వేషాలు వేసిన జిమ్మిక్కులు చేసిన గజకన్న గోకర్ణ టక్కు టమాటా విద్యలు ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదని ప్రతిపక్షాలు చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఎత్తుగడలు వేస్తూనే ఉంటుందని అన్నారు. పార్టీ లో చేరిన టిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఆయన స్వాగతం పలు కుతూ వారికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీకి వెళ్లిన కొంతమంది రాజకీయంతో కాంగ్రెస్ పార్టీ ఎత్తుకుపైయత్తు వేసి కాపాటి చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీలో కలుపుకుని మరోసారి రాజకీయ అధిపత్యాన్ని చాటుకోవ డంతో ఎమ్మెల్యే శంకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులపై ప్రశంసలు కురిపించారు. రాజకీయ స్వార్థం కోసం వెళ్ళిపోయేవారిని పట్టించు కోవద్దని ఎవరైతే మనతో కలిసి వస్తారో వారికి నిజాయితీగా పార్టీ అందరం ఎక్కిస్తుందని అన్నారు. భవాని మాత ఆలయ మాజీ కమిటీ చైర్మన్ గుల్ల కృష్ణయ్య అదే విధంగా పిట్టల కమలమ్మ బోన య్య సొంత గొట్టికు చేరుకోవడం

మిగతా 2లో

# విలీనంతో మరింత వెనకబాటే

### బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ

**మేడ్చల్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లి శైలజ హరినాథ్ పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, ఎలాంటి సమగ్ర అధ్యయనం లేకుండా ఎలా విలీనం చేస్తారని ప్రశ్నించారు. బుధవారం బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు తమ అభ్యంతరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సరైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి కనీస సదుపాయాలు లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిహెచ్ఎంసిలో విలీనం చేస్తే అభివృద్ధి జరుగుతుందనే భావన పూర్తిగా అవాస్తవమన్నారు. మేడ్చల్ ప్రాంతంలో ఇప్పటికీ వ్యవసాయంపై




డిప్యూటీ కమిషనర్‌కు అభ్యంతరాలతో కూడిన వినతిపత్రం అందజేస్తున్న శైలజ తదితరులు

ఆధారపడే రైతులు, వ్యవసాయ కూలీలు, నిత్య కార్మికులు, చిన్న వ్యాపారులు, వెనుకబడిన వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని, వీరి జీవన విధానానికి జిహెఎంసి పాలన ఎట్టి పరిస్థితుల్లో సరిపోదని స్పష్టం చేశారు. విలీనం వల్ల పన్నుల భారం పెరిగి, పేద ప్రజలపై మరింత ఆర్థిక ఒత్తిడి పడుతుందని అన్నారు. ప్రత్యేకంగా జిహెచ్ఎంసికి బయట ఉన్న మేడ్చల్ వంటి ప్రాంతాలను ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, గ్రామ సభలు, పట్టణ సభలు నిర్వహించకుండా ఎలా విలీనం చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిఎచ్ శ్రీనివాస్ గౌడ్, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ వైఎం జిల్లా నాయకులు రాగం అర్జున్, రాఘవా రెడ్డి, బీజేపీ కార్యదర్శులు విష్ణు గౌడ్, సురేందర్ రెడ్డి, దాత్రిక లక్ష్మణ్, వంశీధర్ రెడ్డి, భట్టు నాగేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి, టైలర్ రాజు, అవినాష్ చారి, రతన్ రాథోడ్, అర్జున్, గౌలికర్ మహేష్, నాగరాజు, ఈశ్వర్ కుర్మా, జాకట బాబు రాజు, శ్రీపాల్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ రావు, హరిబాబు రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తోడ్పడాలి

**మేడ్చల్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** లక్షలాది దేశభక్తుల ప్రాణత్యాగాలకు శక్తినిచ్చిన వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మేడ్చల్ నగరంలో బుధవారం ఘనంగా ర్యాలీ జరిగింది. విద్యార్థులు, స్థానికులు వందే మాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ తమ వృత్తుల్లో నిబద్ధతతో పనిచేస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వందేమాతర నినాదంతో లాఠీలు, తూటాలకు ఎదురు నిలిచి లక్షలాది మంది వీరులు ప్రాణత్యాగాలు చేయడం వల్లే వెయ్యేళ్ల విదేశీ పాలకుల బానిసత్వం నుండి భారతదేశానికి స్వాతంత్రం లభించిందని పాతూరి సుధాకర్ రెడ్డి, శైలజ హరినాథ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ బీజేపీ, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిని హిందూత్వాన్ని రక్షి ంచడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చిర్ల రమేష్ మాజీ, రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ నర్సింహాములు తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు స్కూళ్లకు స్వచ్ఛ పురస్కారాలు

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** స్వచ్ఛ పాఠశాలలుగా ఎల్గొండ గూడ, వెంకమ్మగూడ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు జిల్లా స్థాయిలో 5 స్టార్ రేటింగ్ సాధించి పురస్కారాలు అందుకున్నాయి. మండల పరిధిలోని ఎలుగొండ గూడ, వెంకమ్మ గూడ ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం, మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచి జిల్లా స్థాయి పురస్కారాలు సాధించుకున్నాయి. స్వచ్ఛ పాఠశాలలుగా మండలం నుండి ఎంపిక కావడం హర్షదాయకమని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. పాఠశాలలో ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. రెండు పాఠశాలను రాష్ట్రస్థాయి పురస్కారాలకు పరిశీలనలో ఉన్నట్టు తెలిపారు. మిగతా పాఠశాలలు ఈ పాఠశాలలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామస్తుల సహకారంతో తమ పాఠశాలలను బలోపేతం చేస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎలుగొండ గూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ తెలిపారు.



స్వచ్ఛ పాఠశాలలుగా ఎంపికైన ఎలుగొండ గూడ, వెంకమ్మగూడ పాఠశాలలు

## భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదే : సబితా ఇంద్రారెడ్డి

**శంకర్‌పల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాల నర్సింలుతోపాటు పలువురు ప్రముఖులు పార్టీలో చేరారు. రాబోయే భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని గుర్తించి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని షాబాద్, పోతుగల్ గ్రామ సర్పంచులు గుండాల అశోక్, పామెన నర్సింలు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సర్పంచ్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను చేరవేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, నాయకులు అంజయ్య, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, రాములు, తదితరులు ఉన్నారు.

## ఎవరెన్ని వేషాలు వేసినా పట్టించుకోం

(మొదటి పేజీ తరువాయి)

బిజెపి నుండి గోనెల రాము పార్టీలోకి రావడం హర్షించ దగ్గ పరిణామమని మాజీ ఎంపిటిసి శ్రీశైలంను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ సీనియర్ నేత శివశంకర్ గౌడ్, అంచే రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్‌లో ధనుర్మాస సందడి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లో ధనుర్మాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసంలో భక్తులు నెల రోజుల పాటు స్వామిని విశేషంగా పూజిస్తారు. ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్ నాయకస్వామి దేవాలయంలో ధర్మకర్తలు ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎదులాబాద్ నుంచే కాక హైదరాబాద్ నుంచి కూడా భక్తులు ఉదయమే ఆలయానికి చేరుకొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. తిరుప్పావైలో స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. జనవరి 14 వరకు ప్రతిరోజు తిరుప్పావై ప్రబంధ సేవాకలం, అరగింపు తీర్థ ప్రసాద ఘోష్టి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా స్థానికులు నిత్యం ఉదయమే ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి దీక్షతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నెల రోజుల పాటు నిత్యం ధనుర్మాస పూజల్లో భక్తి, నియమ నిష్ఠలతో పాల్గొంటున్నామని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.




### 22 వేల సహజ వజ్రాలతో

## ఏడు వారాల నగల ఆవిష్కరణ

**జూబ్లీహిల్స్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** దాదాపు 22వేల సహజవజ్రాలు, నవరత్నాలతో రూపొందించిన ఏడు వారాల నగలను బుధవారం జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లోని చందూభాయ్.. ది డైమండ్ స్టోర్‌లో ఆవిష్కరించారు. అత్యంత అరుదైన ఈ ఆభరణాలను స్టోర్ నిర్వాహకులు కొట్టి చంద్రశేఖర్, కొట్టి అరుణ, కొట్టి శ్రీకాంత్, కొట్టి శిరీషలు మాట్లాడుతూ.. ప్రాచీన భారతీయ రాజ సంప్రదాయాల నుంచి ప్రేరణ పొంది ఈ ఆభరణాలను సృష్టించినట్లు తెలిపారు. ఇవి మన వారసత్వ సంప్రదాయానికి నిదర్శనమన్నారు. ఇటీవల ఈ అరుదైన ఆభరణాన్ని గోవాలో వివాహం చేసుకున్న హైదరాబాద్‌కు చెందిన వధువు ధరించారన్నారు. రాజకుటుంబీకులు ధరించిన రీతిలో వారం రోజులపాటు ఈ ఆభరణాలను ధరించవచ్చని అన్నారు. 2020లో ఒకే ఉంగరంలో అత్యధిక వజ్రాలను పొదిగిన ఘనతతో గిన్నిస్ రికార్డును సైతం తాము సొంతం చేసుకున్నామని వారు స్పష్టం చేశారు. ఈ ఏడు వారాల నగలను ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని డైమండ్ స్టోర్‌లో అందుబాటులో ఉంచినట్లు వారు వివరించారు.

# చలి తీవ్రత నుండి నారుమళ్లను కాపాడుకోవాలి

### వ్యవసాయ అధికారి విజయచంద్ర

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** చలి తీవ్రత యాసంగి వరి నారుమళ్ళకు నష్టం కలిగిస్తుందని, యాజమాన్య పద్ధతులు సరియైన సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్నివారించుకోవచ్చు అని షాబాద్ వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర తెలిపారు. ఈ మేరకు పత్రిక ప్రకటనను బుధవారం విడుదల చేశారు. వరి సాగు చేసుకునే రైతులు వారి భూమికి, వాతావరణానికి, గత మార్కెటింగ్‌ను దృష్టిలో పెట్టుకొని అనుకూలమైన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని తెలిపారు. సన్న రకాలు తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), కునారం వరి-2(కె.ఎన్.ఎం1638), వరంగల్ వరి-2 (డబ్ల్యూ జి ఎల్962)దొడ్డు రకాలు కునారం సన్నాలు (కె.ఎన్.ఎమ్ 118), జగిత్యాల వరి1 (కె.జి.ఎల్24423), తెల్ల హంస (ఆర్.ఎన్.ఆర్10754), ఎంటియు 1010, ఆర్ఎన్ఆర్ 29325, తెలంగాణలో అనుకూలమైన రకాలని తెలిపారు. యాసంగిలో వరి నారు మడి సాగు యాజమాన్య పద్ధతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని విత్తన శుద్ధి, విత్తన శుద్ధి కొరకు ఒక కిలో వరి విత్తనానికి కార్బండాజరు 1 గ్రా లేదా కాటండాజిమ్ 3.గ్రా మందు ఒక లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 24 గంటలు విత్తనాన్ని నానబెట్టి, మరో 24 గంటలు మండే కట్టి, ముందుగా దమ్ము చేసిన నారుమడలో విత్తనం చల్లుకోవాలని తెలిపారు. నారు మడిలో కలుపు యాజమాన్యం.. నారుమడిలో కలుపు నివారణకు బ్యూటాక్లోర్ లేదా పెట్టిల్ల కోర్+సేఫ్ నార్ 25 మీ.లీ, ఎకరా నారు మడకి 5 లీటర్ల నీటితో కలిపి మొలక చల్లిన 810 రోజులకు పిచికారి చేసుకోవాలన్నారు. లిస్పైరీబాద్ సోడియం అనే కలుపు మందును ఒక ఒక నీటికి 0.5మి.లీ చొప్పన మొలక చల్లిన 1012 రోజులకు పిచికారి చేయాలన్నారు.

డిసెంబర్ మాసంలో చలి ఎక్కువగా ఉండి, నారుమడిలో మొక్కలు ముదురు, ఆకులు పసుపు రంగులోకి మారి నారు ఎదుగుదల లోపిస్తుందన్నారు. రాత్రి సమయంలో నారుమడిలో నీరు ఉంచి ఉదయాన్నే చల్లని నీటిని తీసివేసి కొత్తనీరు పెట్టాలని తెలిపారు. నారిమడి సమస్యలు ఉన్న, మరిన్ని వివరాలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## రంగారెడ్డిలో 81.54 శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయి. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభం అయి మధ్యాహ్నం 1గంటకు పోలింగ్ ముగిసింది. 1 గంట తర్వత కూడా ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. గ్రామ పంచాయతీలోని వృద్ధులను, వికలాంగులను అభ్యర్థులు ప్రత్యేక వాహనాలు ఏర్పటు చేసి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జిల్లాలోని 7 మండలలో పోలింగ్ సరళి చూస్తే అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో 3,5267 మంది ఓటర్లు ఉండగా 27,302 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 77.42 శాతం ఓట్లు పోలైయాయి. ఇబ్రహీంపట్నం మండలంలో 31,835 ఓట్లు ఉండగా 27,189 ఓట్లు పోలైయాయి. 85.41శాతం ఓటింగ్ నమోదు అయింది. కందుకూరు మండలంలో 50,874 మంది ఓటర్లు ఉండగా 44,122 మంది ఓటర్లు ఓటు వేశారు. 86.73 శాతం ఓటింగ్ నమోదు అయింది. మాడ్గుల మండలంలో 42,200 మంది ఓటర్లు ఉండగా 31,226 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాడ్గులలో 74శాతం పోలింగ్ నమోదుఅయింది. మహేశ్వరం మండలంలో 44,096 మంది ఓటర్లుకుగాను 35,280 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. 80.01శాతం పోలింగ్ నమోదు అయింది. మంచాల మండలంలో 39,385 మంది ఓటర్లు ఉండగా 32,825 మంది ఓటుహక్కును వినియోగించు కున్నారు. 83.34 శాతం పోలింగ్ నమోదు అయింది. యాచారం మండలంలో50,195 మంది ఓటర్లు ఉండగా 41,660 మంది ఓట్లువేశారు. 83శాతం పోలింగ్ నమోదు అయింది. దీంతో జిల్లాలో 81.54శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

**మహేశ్వరం మండలంలో కలెక్టర్ తనిఖీలు**

గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుతలో 7 మండలాలో ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా అయన మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ సంబంధిత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుమతించకూడదనీ, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావివ్వకుండా ప్రశాంతగా కౌంటింగ్ చేపట్టాలని కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.





## కాంగ్రెస్ మద్దతుదారుల ఆధిపత్యం

(మొదటి పేజీ తరువాయి)

కైవసం చేసుకొని..తన ఆధిపత్యాన్ని చాటుకున్నది. బీఆర్ఎస్ పార్టీ 67 స్థానాలకే పరిమితమైంది. బీజేపీ4 స్థానాలలో విజయం సాధించారు. రెండవ విడతలో చేవేళ్ల నియోజకవర్గంలో 4మండలాలు కల్వకుర్తి నియోజక వర్గంలోని 3మండలాలో ఎన్నికలు జరిగాయి. 178 పంచాయతీలు ఉండగా 13 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.

165 పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి. 76 స్థానాలలో కాంగ్రెస్, 65 స్థానాలలో బిఆర్ఎస్ 14 స్థానాలలో బిజెపి 24 స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. మూడువ విడుతలో కందుకూరు, మహేశ్వరం, మాడ్గుల, మంచాల, ఇబ్రహీపట్నం, యాచారం మండలలో ఎన్నికలు జరిగాయి. మాడ్గుల మండలంలో 173 పంచాయతీలకు నోటిఫికేషన్ రాగా 163 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 65 స్థానాలలో 59 బిఆర్ఎస్ 13 స్థానాలలో బిజెపి విజయం సాదించింది.

## అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

**కంటోన్మెంట్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మోండా డివిజన్ కుమ్మరిగూడలో నివాసం ఉంటున్న రాంచందర్ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడికి తగిన నష్ట పరిహారం చెల్లించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరబోయిన సంతోష్ యాదవ్,వెంకట్‌రాజు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ 3వ వార్డు మడ్‌పోర్ట్ ప్రభుత్వ పాఠశాల నల్లపోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యేశ్రీగణేష్ బుధవారం పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిధుల ద్వారా ఏర్పాటు చేసిన పవర్ బోర్‌వెల్,సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేశ్, ఉత్తరయ్య, జమీల్, వినోద, స్వప్న,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదు : కొంతం దీపిక

**కంటోన్మెంట్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. జిహెచ్ఎంసి తలపెట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్ వైజర్ ధనా గౌడ్, ఎస్.ఎఫ్.ఏ.జహింగీర్, ప్రవీన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి బుధవారం మారేడ్‌పల్లిలోని బిజెపి కార్యాలయంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక సొంత నిధులతో దుప్పట్లు పంపిణీ చేశారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**బేగంపేట డిసెంబరు 17,ప్రభాతవార్త**

బేగంపేట డివిజన్ పరిధిలో వివిధ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలంటూ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జిని బేగంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌరపల్లి రమేష్ బుధ వారం కల్సి విజ్ఞప్తి చేసారు.డివిజన్ పరిధిలోని అల్లంతోట బాయి,ప్రకాష్‌నగర్,శ్యాంలాల్ బిల్డింగ్ తదితర ప్రాంతాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చొరవ చూపాలంటూ వినతి పత్రాన్ని బండికి అందజేసారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంతో విశాల మైందని,బేగంపేట డివిజన్ కు తగిన ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానంటూ హామీ ఇచ్చినట్లు గౌరపల్లి తెలియజేసారు.ఈ సందర్భంగా గౌరపల్లి రమేష్ బండి రమేష్‌ను శాలువా, పూల మాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, అర్జున్, పద్మారెడ్డి పాల్గొన్నారు.



స్వర్ణం గెలిచిన లాహిరి కొమరవల్లి-ఈశ్వగౌడ్ సూరగాని జోడి

### ఆసియాగేమ్స్ ట్రయల్స్‌లో

# తెలంగాణ సెయిలర్లకు 4 పతకాలు

### సత్తాచాటిన లాహిరి కొమరవెల్లి -ఈశ్వగౌడ్ సూరగాని జోడి

**హైదరాబాద్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:**

ముంబై వేదికగా జరిగిన 2026 ఆసియా క్రీడల మొదటి సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణ సెయిలర్లు పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని చాటారు. అండర్18 జూనియర్ స్కిఫ్ విభాగంలో లాహిరి కొమరవెల్లి ఈశ్వ సూరగాని గౌడ్ జోడీ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో దీక్షి త కొమరవెల్లి అబ్దుల్ రహీమ్ ద్వయం స్వల్ప పాయింట్ల తేడాతో రజత పతకాన్ని గెలుచుకుంది. సీనియర్ స్కిఫ్ క్లాస్‌లో తనుజ కామేశ్వర్ ధరణి లావేటి జోడీ రజతంతో మెరవగా, వినోద్ దండు అరవింద్ మహ్లోట్ బృందం కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.పతకాలు సాధించిన వారిలో ఎక్కువమంది యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసీహెచ్) సెయిలర్లే కావడం విశేషం. హుస్సేన్ సాగర్‌లో అంతర్జాతీయ కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ పొందిన వీరు, ముంబైలో 45 రోజుల పాటు సాధన చేసి పతకాలు సాధించారు. ముఖ్యంగా భారత్ లోని అత్యుత్తమ నేవీ క్రీడాకారిణులు హర్షిత తోమర్, శీతల్ వర్మలకు దీటుగా తనుజ, ధరణి పోటీ పడటం అందరినీ ఆకట్టుకుంది. మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల (ఎంజేపీటీ) నుంచి ఎంపికైన ఈశ్వ గౌడ్ (మోటకొండూరు పాఠశాల, సూర్యాపేట), అరవింద్ మహ్లోట్ (ధర్మార పాఠశాల, కామారెడ్డి) కేవలం ఏడు నెలల శిక్షణలోనే జాతీయ స్థాయి పతకాలు సాధించి తమ సత్తా చాటారు. వీరి ప్రతిభను ఎంజేపీటీ కార్యదర్శి బి. సైదులు కొనియాడారు.ప్రస్తుతం ఈ విజేతలు కోచ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో సుచరిత అకాడమీలో ఫిట్‌నెస్ శిక్షణ పొందుతున్నారు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరగబోయే తదుపరి ట్రయల్స్‌కు ముందు అనుభవం కోసం చెన్నైలో నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ రెగట్టా లో వీరు పాల్గొననున్నారు. లోపాలను సరిదిద్దుకుని జపాన్ ఆసియా క్రీడలకు అర్హత సాధించడమే తమ అంతిమ లక్ష్యమని యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు సుహీమ్ షేక్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సంక్షేమ పాఠశాలల ప్రోత్సాహం ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు.

## కౌంటింగ్‌లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు

**పెద్దేముల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో పెద్దేముల్ మండలం గాజీపూర్ ఓట్ల లెక్కింపులో అవకతవకలకు పాల్పడ్డారంటు ఆ గ్రామ మాజీ సర్పంచ్ వీరప్ప బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సతిమణి సుశీల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసారని, ఈ నెల 11న మద్యాహ్నం ఒంటి గంట తరువాత తాము భోజనానికి వెళ్ళామని చెప్పారు. అయితే అక్కడ ఉన్న ఆర్ఓ, అధికార పార్టీకి చెందిన నాయకులు కుమ్మకై రిగ్గింగ్ చేసి తమ ఓటమికి కారణమయ్యారని ఆరోపించారు. రికౌంటింగ్ జరపాలని తాము పదే పదే వేడుకున్న ఆర్ఓ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని అన్నారు. చివరకు గ్రామస్థులంతా కలిసి ధర్నా నిర్వహించిన ఫలితం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. గాజీపూర్ గ్రామానికి సంబంధించిన ఓట్లను రీకౌంటింగ్ చేసే వరకు సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెరువులో మునిగి మహిళ మృతి

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** చెరువులో మునిగి మహిళ మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. షాబాద్ ఎస్సై రమేష్ తెలిపిన వివరాల మేరకు.. షాబాద్ గ్రామానికి చెందిన వడ్ల నందిని (32) షాబాద్ పైహిల్వాన్ చెరువులో మునిగి మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.

## నాగర్కుంటలో యువతి అదృశ్యం

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** యువతి అదృష్టమైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. షాబాద్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. షాబాద్ మండల పరిధిలోని నాగర్కుంట గ్రామానికి చెందిన కావలి సత్తయ్య, సువర్ణ కూతురు ప్రత్యూష (20) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం రాత్రి భోజనం చేసి నిద్ర పోయారు. ఉదయం లేచి చూచేసరికి ప్రత్యూష కనపడలేదు. వెంటనే చుట్టు పక్కల, తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అమ్మాయి వెళ్ళినప్పుడు వంటిపై బ్లాక్ కలర్ డ్రెస్, పర్పుల్ కలర్ ప్యాంట్ ధరించి ఉందని తెలిపారు. కోల ముఖం, చామనచాయ రంగు, తెలుగు మాట్లాడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే షాబాద్ పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## అభ్యర్థి అక్కను అధికారిగా నియమించటంపై ఫిర్యాదు

**శంకర్‌పల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి అక్కను ఎన్నికల అధికారిగా ఇలా నియమిస్తారని మండల పరిధిలోని శేరిగూడ గ్రామ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎన్నికల అధికారులతోపాటు ఎంపీడీవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ప్రతులను అందజేశారు. వివరాల్లోకి వెళితే శంకర్ పల్లి మండలం పరిధిలోని శేరిగూడెం గ్రామంలో నివేదిత ఇంద్రసేనారెడ్డి సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందారు అయితే ఆమె సొంత అక్క నవితను పోలింగ్ అధికారిగా నియ మించడంతో అవకతవకలు జరిగాయని సర్పంచ్‌గా పోటీ చేసిన చీర మోనిక, గంగాభవాని ఆరోపించారు. నివేదితకు సొంత అక్క నవితను పోలింగ్ అధికారి గా ఇలా నియమిస్తారని, ఆర్డర్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, ఆర్డీవో, ఎంపీడీవోకు పిర్యాదు చేయడం జరిగిందని సంబంధిత అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీవో వెంకయ్య గౌడ్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



ఎంపిడివోకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## రాజ్యాంగంపై అవగాహన కల్పించుకోవాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సామాన్య ప్రజలకు చట్ట అవగాహన, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి అంశాలపై చైతన్యం కల్పించడానికి స్ఫూర్తి ఆర్గనైజేషన్ అందిస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ఎన్.కృష్ణవేణి పేర్కొన్నారు. 'గడప గడపకి రాజ్యాంగం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఘట్‌కేసర్‌లో రాష్ట్ర వైద్యావిద్యాశాఖ జేడీ కృష్ణవేణిని ఆమె నివాసంలో కలిసిన స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షులు కుంటోళ్ల యాదయ్య, ఉపాధ్యక్షులు మేకల పద్మారావులు భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. సోదరభావం, సౌభాతృత్వం పెంపొందించుకునే విధంగా రాజ్యాంగం పట్ల అవగాహన ఎంతో అవసరమని, స్ఫూర్తి సంస్థ ద్వారా పుస్తకాన్ని మరో ఇద్దరికి అందించాలని ప్రతిఇంటిలో రాజ్యాంగ పుస్తకం ఉండే విధంగా ప్రయత్నం చేయాలని ఆమె సూచించారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో డిసిడబ్ల్యు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం అంకుశాపూర్, కొండాపూర్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి అంకుశాపూర్ ఫీడర్‌లోని అంకుశాపూర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి కొండాపూర్ ఫీడర్‌లోని కొండాపూర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు నిలిపివేస్తామని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL**
**E.P.No. 119 OF 2022**

BETWEEN:
**Cheerla Isthari** ...DECREE HOLDER
AND
**Cheerla Srisailam And others** ...JUDGEMENT DEBTORS

To,
7. **Cheerla Lingaiah** son of late Cheerla Anthaiah, aged about 73 years, occupation: Agriculture.
11. **Ausala Saraswathi** wife of late Ausala Narsaiah, aged about 85 years, occupation: Household.
12. **Mamidi Amruth Reddy** S/o not known to Petitioner, aged about 67 years, occupation: Business, Resident of HIG-II, Block-25, Flat-9, Bagh Lingampally, Hyderabad-44
13. **R.Srinivas Rao** son of Persharamulu, aged about major, Occupation: Business.
14. **N. Kishtamma** wife of Narsaiah, aged major, Occupation Business
15. **K.N.Shasthry** son of V.V.S. Sharma, aged major, Occupation Business
16. **C. Jibbukonda Rao** S/o not known to Petitioner, aged major, Occupation Business
17. **D.Suprajha** Wife of C.R.S.Murthy, aged major, Occupation Business
18. **B.Mallesham** son of Laxmaiah, aged major, Occupation Business
19. **D.B. Raja Goud** son of Vittal Goud, aged major, Occupation Business
20. **B.Sudha** wife of Rama Rao, aged major, Occupation Business
21. **Marry Kumari** wife of Sunder Raj, aged major, Occupation Business
All are resident of Turkapally Village, Shamirpet Mandal, Ranga Reddy District.
Sir,
Take notice that above, E.P No. 119 of 2022 on the file of Hon'ble Prl. Junior Civil Judge at Medchal, has been posted to **22-12-2025** for your appearance and disposal.
Please make it convenient to attend said Hon'ble Court at 10:30 a.m., on said date in person or through counsel and file counter if any. Failing which the said EP shall be heard and decide as per law by setting you exparte.
// By order of Court//
**Sd/- MOHAMMED ANWARUDDIN**
**ADVOCATE**
H.No.12-2-786/33, Near Pillar No.35
Dilshadnagar Colony, Mehdipatnam
Hyderabad-28. **Mobile: 9701600240**

# మారుమ్రోగిన అయ్యప్పనామస్మరణ



సేవ్యానాయక్‌ను సన్మానిస్తున్న డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

## గానుగుమర్లతండా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి

**సేవ్యను సత్కరించిన గంప వెంకటేశ్**

**ఆమనగల్లు, డిసెంబరు17, ప్రభాతవార్త:** కడ్తాల మండలం గానుగుమర్ల పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో సర్పంచుగా విజయం సాధించిన పిఏసిఎస్ డైరెక్టరు సేవ్యానాయక్ తన పదవికి బుధవారం రాజీనామా చేశారు. ఆమనగల్లు సింగిల్‌విండో కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేశ్ సమక్షంలో సేవ్యానాయక్ తన రాజీనామా పత్రాన్ని సిఈఓ దేవేందర్‌కు అందజేశారు. పత్రాన్ని పాలకవర్గం ఆమోదించి డిసిఓకు పంపారు. ఈసందర్భంగా గంప వెంకటేశ్‌గుప్త సేవ్యానాయక్ విజయం పట్ల అభినందించారు. పిఏసిఎస్ డైరెక్టర్‌గా సేవ్యానాయక్ తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించి రైతులకు మెరుగైన సేవలందించారని కొనియాడారు. నిస్వార్థ సేవలకు ఎల్లపుడూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఉంటుంది కాబట్టి పంచాయతీ ఎన్నికల్లో సర్పంచుగా విజయం సాధించారన్నారు. సేవ్యానాయక్ నాయకత్వంలో గానుగుమర్లతండా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని గంప వెంకటేశ్‌గుప్త ఆకాంక్షించారు. ఈసందర్భంగా సేవ్య గెలుపును కొనియాడుతూ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, జంగమ్మ, ఎనుముల రమేశ్, కార్యాలయ సిబ్బది చుక్క అల్లాజీగౌడ్, మహేశ్, సురేష్ తదితరులు ఉన్నారు.



డివై నర్సిములును సన్మానిస్తున్న మహేందర్‌రెడ్డి

## అభివృద్ధికి బాటలు వేయండి

**...తమ వంతు సహకారం అందిస్తాం**

**...ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు అభివృద్ధికి బాటలు వేయాలని, తమ వంతు సహకారం అందిస్తామని ప్రభుత్వ ఛీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పర్యటనలో భాగంగా పెద్దేముల్ నూతన సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన డివై నర్సిములు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివై నర్సిములుతో పాటు వార్డు సభ్యులు నాగభూషణం తదితరులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పెద్దేముల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు అందించామని, ఇప్పుడు కూడా అవసరమైన మౌళిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమం, అభివృద్ధి పథకాలు ప్రతి పేదకు అందేలా చూడాలని అన్నారు. డివై నర్సిములు సైతం మహేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి తనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూధన్‌రెడ్డి, నాగభూషణం, దాసరి సాయులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న మహేందర్‌రెడ్డి

## భక్తితోనే సత్ప్రవర్తన

**..ప్రభుత్వ చీఫ్‌విఫ్ మహేందర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి భక్తిభావం పెంచుకోవాలని, తద్వార సత్ప్రవర్తన, పరోపకారం తదితర సామాజిక లక్షణాలు అలవడుతాయని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డినివాసంలో అభినవ్‌రెడ్డి (కన్యస్వామి) అధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్దలతో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్పస్వామిపడిపూజకు మహోత్సవానికి పట్నం మహేందర్‌రెడ్డి హజరై మాట్లాడుతూ అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించడం ఎంతో ధన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, సర్పంచ్‌లు డివై నర్సిములు, నారాయన్‌గౌడ్. గోపి నాయక్, సొసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం గోపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బందెప్ప, కోహీర్ రవి, మధుసుధన్‌రెడ్డి, శిబ్లి, ఇందూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్వెల్లి పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలి




మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న అత్వెల్లి గ్రామ నాయకులు

**మేడ్చల్, డిసెంబరు17. ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంపి 298 కిష్టాపూర్ డివిజన్‌కు బదులుగా అన్ని విధాల అందుబాటులో ఉన్న అత్వెల్లి పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామ నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. జిహెచ్‌ఎంసిలో విలీనం అయిన మేడ్చల్ మున్సిపాలిటిని రెండు డివిజన్ వార్డులుగా మార్చారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన 298 కిష్టాపూర్ డివిజన్ ఉన్న పేరును అత్వెల్లి డివిజన్‌గా పేరు మార్చాలని కోరారు. అత్వెల్లి ప్రాంతం జాతీయ రహదారికి దగ్గరగా, అన్నింటికి అనుకూలంగా, సౌకర్యంగా ఉంటుందని, అత్వెల్లిలో అధునాతన వార్డు కార్యాలయం ఉందని, మెరుగైన రవాణా సౌకర్యం ఉందని తెలిపారు. అత్వెల్లి పేరు అన్ని ప్రాంతాలకు అనుకూలంగా ఉండి, రెవిన్యూ పరంగా చాలా వరకు విస్తరించి ఉందని అన్నారు. అందుకు అత్వెల్లి పేరు మీద డివిజన్ పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఈశ్వరయ్య, మండల రవి కుమార్, గోగికర్ హరి, వెంకటేశం, నారాయణ, కృష్ణ, సాయి ,రాహుల్ , సుల్తాన్ తదితరులు పాల్గొనారు.

**-సన్నిధానం నిర్మాణానికి రూ.1లక్ష విరాళం**

**టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు(కడ్తాల్) , డిసెంబరు17, ప్రభాతవార్త:** శాంతిసమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, అందుకు దైవమార్గమే సరైన విధానమని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కడ్తాల మండల పరిధిలోని గడ్డమీదితండాలో బుధవారం జరిగిన అయ్యప్పస్వామి పూజలో ఆయిళ్ళ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా శాస్త్రోక్తంగా స్వాములు పూజలు నిర్వహించారు. పూజలకు పలుప్రాంతాల స్వాములు, సాధారణ భక్తులు హాజరైనారు. ఈసందర్భంగా జరిగిన భజనలు, భక్తి కీర్తనలతో పరిసరాలు హోరెత్తాయి. అనంతరం అయ్యప్పస్వాముల సౌలభ్యంకొరకు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ సన్నిధానం నిర్మాణానికి రూ. 1లక్ష రూపాయల విరాళం తోపాటు, నిర్మాణ సామాగ్రిని అందజేశారు. దైవ కార్యం, దైవ స్మరణ, మానవాళిని సన్మార్గంలో నడిచే విధంగా దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం భక్తుల మనోభావాలకనుగుణంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గడ్డమీదితండాలో స్వాములు రూ.25లక్షలతో ఆలయాన్ని నిర్మిస్తుండడం అభినందనీయమన్నారు. వారికి చేయూత నందించేందుకు తనవంతు విరాళం అందజేస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు హీరా సింగ్ నాయక్, పత్య నాయక్, అయ్యప్ప స్వాములు కిషన్ స్వామి, సుధీర్ స్వామి బంచి స్వామి, రమణ స్వామి, మల్లేష్ స్వామి, శ్రీను స్వామి, నరేష్ స్వామి, పాండు స్వామి మరియు రాము నాయక్, తుల్సి రాం నాయక్, సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గడ్డమీది తండాలో జరిగిన అయ్యప్పపూజలో పాల్గొన్న కాంగ్రేస్ నేత ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లులో....**

ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. పలువురు స్వాములు దీక్ష విరమణకు కేరళ రాష్ట్రంలోని శబరి అయ్యప్ప దేవాలయానికి బయలుదేరుతున్న తరుణంలో ఇరుముడి పూజను నిర్వహించారు. పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ అయ్యప్పదేవాయలం సన్నిదానంలో బుధవారం ఇరుముడి పూజ నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వాములతోపాటు పలు రంగాల ప్రముఖులు హాజరై స్వామికి పూజలు నిర్వహించారు. ప్రముఖ సంఘసేవకుడు పాపిశెట్టి రాము పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అశోక్‌స్వామి, కండెసాయిస్వామి, శ్రీను నాయక్‌స్వామి, చంద్రమౌళిస్వామి తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో అయ్యప్ప పూజలో పాల్గొన్న పాపిశెట్టి రాము

# రోడ్డుమీద గుంతలు... ప్రజల ఇబ్బందులు

**ఆమనగల్లు , డిసెంబరు17, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలోని శ్రీకాంత్ కాలనీ ప్రవేశ మార్గంలో సిసి రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్దగోతులు ఏర్పడ్డాయి. గోతుల మూలంగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమీపం నుండి వస్తున్న నీరు గుంతలలో చేరి మరింత ఇబ్బందిని కలిగిస్తున్నాయి. కాలనీవాసులకు ప్రధాన రహదారి కావడంతో వారి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పశువైద్యశాలకు వచ్చే రైతులు, పశువులకు కూడా అసౌకర్యంగా మారింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన గోతుల మూలంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురై వాహనదారులను గాయాలకు గురిచేశాయి. అలాగే సమీపంలో ఉన్న నివాసాలకు, వ్యాపారస్తులకు ఈ గుంతలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని శ్రీకాంత్ కాలనీవాసులు డిమాండ్



శ్రీకాంత్ కాలనీ పశు వైద్యశాల ఎదురుగా ఉన్న గుంతలు



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**వికారాబాద్ జిల్లా మాజీ జట్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి**

**కోట్‌పల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచు బి, అమృతమ్మ నారాయణ, ఉప సర్పంచు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్‌ను బుధవారం నాడు హైదరాబాద్‌లోని అమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అమె నూతన సర్పంచు, ఉప సర్పంచు, మరియు వార్డు సభ్యులకు శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని , అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని అమె సూచించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి, వాహిద్‌మియా, సర్పంచు, బి,అమృతమ్మ నారాయణ, ఉప సర్పంచు పి, మాధవరెడ్డి, మాజీ సర్పంచు పి, పాండురంగారెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, అమీర్‌పటేల్, సీఎచ్, ప్రభావతి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి, భీమయ్య, మోత్కుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి, భూపతిరెడ్డి, టి,బాల్‌రాజ్, బి, రామయ్య, టి, ప్రశాంత్, జి,రాజు, ఎస్, సురేష్, హైమాద్, బి,కిష్టయ్య, బి, సురేందర్ ,బి,విజయ్‌కుమార్,బి, రాంచంద్రి, మహేష్, ఎన్, రాజు, ముకుంద్‌రెడ్డి,విలాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా మాజీ జట్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డిని కలిసిన మోత్కుపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచు బి, అమృతమ్మ నారాయణ

# అనురాగ్‌లో ఘనంగా ఏఐ ప్రీ సమ్మిట్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 17, ప్రభాత వార్త:** ఏఐ సమ్మిట్ 2026 నిర్వహించడంతో విద్యార్థులను ఏఐ రంగంలో శక్తివంతం చేయడంతో తోడ్పడుతుందని ఏపి, తెలంగాణ హెచ్‌సీఎల్ హెడ్ సందీప్ అన్నారు. పోచారం సర్కిల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో కృత్రిమ మేధస్సు(ఏఐ) విభాగంలో దేశంలో ఏఐ ఆధారిత భవిష్యత్తుకు విద్యార్థులను శక్తివంతం చేయడం అనేథీమ్‌తో ఏఐ సమ్మిట్ 2026కు అనుసంధానంగా ప్రీ సమ్మిట్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు. ఇండియా ఏఐ సమ్మిట్ 2026లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరుగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి అనురాగ్ యూనివర్శిటీ అధికారిక ప్రీ సమ్మిట్ నిర్వహించిందని తెలిపారు. హెచ్‌సీఎల్ హెడ్ సందీప్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాలకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించారు. ఇండియా ఏఐ సమ్మిట్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఏఐ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంలో గల పాత్రను వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఉన్న ఉద్యోగావకాశాలపై విలువైన సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు. అగ్రశ్రేణి టెక్నాలజీ కంపెనీల్లో చేరాలని ఆశించే విద్యార్థుల కోసం స్పష్టమైన కేరీర్‌మార్గాలను తెలిపారు. కేరీర్‌లో విజయం సాధించడానికి దృఢమైన సాంకేతిక నైపుణ్యాలు, ఇంటర్వ్యూ సిద్ధత, ఆంగ్లబాషా కమ్యూనికేషన్ నైపుణాల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్, హెచ్‌సీఎల్ నుండి ఉచిత ఏఐ కోర్సు ఎయూ యూనివర్శిటీ విద్యార్థులకు భవిష్యత్ ఇంటర్న్‌షిప్ అవకాశాలు, 50 మంది విద్యార్థులకు ఇండస్ట్రీ విజిట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కృత్రిమ మేధస్సు హెడ్ మల్లిఖార్జున్‌రెడ్డి, ప్రొఫెసర్ విజయ్‌కుమార్, డీన్ ఎస్‌వోఈ విష్ణుమూర్తి, సిఎస్‌సి డీన్ శ్రీదేవి, ఎం. నితీషా శర్మ, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ డానియల్, విద్యార్థులు పాల్గొన్నారు.



అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహించిన ఏఐ ప్రీ సమ్మిట్ సదస్సుకు హాజరైన అధ్యాపకులతో పాటు విద్యార్థులు.

# కరాటేతో ఎన్నో లాభాలు

**మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్**

**కొందుర్గు, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కరాటే నేర్చుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు.

బుధవారం నాడు మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన ఉచిత కరాటే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరము అయన మాట్లాడుతూ చిన్నారులు కరాటే నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణతో పాటు, శారీర దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. చదువుతోపాటు ప్రతి విద్యార్థిని కరాటే నేర్చుకోవాలని ఆయన సూచించారు. కరాటే క్లాసులు నిర్వహించడానికి ముందుకొచ్చిన మాస్టర్ జిల్లెల్ల రమేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నూతన సర్పంచ్ చౌదాపురం ప్రభాకర్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్, విండో డైరెక్టర్ జగదీశ్వర్ గౌడు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, పంచాయతీ సభ్యులు శ్రీకాంత్, కరాటే మాస్టర్ జిల్లల రమేష్ తోపాటు సాయి కులకర్ణి, ఎన్కెపల్లి చిన్నరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలకు నీటిని విడుదల చేయాలి

**..కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను కోరిన ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామ రైతుల పంట పోలాలకు కోటపల్లి ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయనకు మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గోపి నాయక్, నాయకులు మాన్యనాయక్ తదితరులు కోటపల్లి ప్రాజెక్టు కాలువల మరమ్మత్తుల కారణంగా తమ పంటలకు అధికారులు నీటిని నిలిపివేస్తున్నారని మహేందర్‌రెడ్డికి పిర్యాదు చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఇరిగేషన్ శాఖ అధికారులు పర్యటించనున్నారని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌కు సమస్య వివరించి తమ పంటలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయించాలని రైతులు కోరారు. స్పందించిన మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి కాలువల మరమ్మత్తుల కారణంగా పంట పోలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మన్‌సాన్‌పల్లిలో చాలా మంది గిరిజన రైతులుఉన్నారని, వారి పంట దిగుబడి వస్తున్న తరుణంలో నీరు అందకుంటే నష్టపోతారని పేర్కొంటు, రైతులు నష్టపోకుండా మరి కొన్ని రోజులు పంటలకు నీటినివదిలి ఆ తరువాత మరమ్మత్తులు చేసేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ రైతులకు నష్టం జరగకుండా చూస్తామని, పంటలు ఎండిపోకుండా నీరు అందిస్తామని హామి ఇచ్చారు.



రైతులతో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

## లోక కళ్యాణం కోసమే అయ్యప్ప అవతరించారు

**చేగూరులో అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నందిగామ, డిసెంబరు 17, ప్రభాతవార్త:** హరిహర పుత్రుడు అయ్యప్ప లోక కళ్యాణం కోసమే కారణజన్ముడిగా అవతరించాడని, ఆయన దివ్య స్పర్శతో మానవాళికి మంచి జరుగుతుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో కొత్తగా సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గం ద్వారానే ముక్తి మార్గం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దైవాన్ని పూజించి ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలని సూచించారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆయన అయ్యప్పని వేడుకున్నారు. మహాపడి పూజలో గురుస్వాముల పాటలతో, భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా సాగింది. అయ్యప్పల శరణుఘోషతో చేగూరు పరిసరప్రాంతాలు మారుమ్రోగాయి. వేడుకలో మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, బుగ్గోని గూడ సర్పంచ్ సాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని వీరేందర్ గౌడ్, దరూర్ సతీష్ పటేల్, ఎం శ్రీనివాస్ గౌడ్, సాములయ్య, రాజశేఖర్, కుమార్ గౌడ్, తదితరులున్నారు.



చేగూర్ లో అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# మేడ్చల్‌లో సామూహిక వందేమాతర గీతాలాపన

**మేడ్చల్, డిసెంబరు 17. ప్రభాతవార్త :** వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ నగర వందేమాతర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్‌లో వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి విద్యార్థులు, యువకులు, రాజకీయ, సామజిక సంస్థల నాయకులు కలిసి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో వందేమాతర గీతాన్ని ఆలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ తమ వృత్తుల్లో చేసే పనులతో పాటు దేశాభివృద్ధి కొరకు కూడ పని చెయ్యాలని కోరారు. అనంతరం నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, శైలజ హరినాథ్, వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశం కొరకు వందేమాతర నినాదంతో లాఠీలు, తుటాలకు ఎదురు నిలిచి లక్షల మంది ప్రాణ త్యాగలతో వెయ్యి సంవత్సరాల విదేశీ ముస్లిం, బ్రిటిష్ పాలకుల అరాచక హత్యాచారాల బానిసత్వం నుండి దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. లక్షల సంవత్సరాల భారతీయ సంస్కృతి హిందూత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, నాయ కులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, రఘురామ్, రాంచంద్ర రెడ్డి, నర్సింహ్లు, మధు ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా,రమేష్ ముదిరాజ్. శ్రీశైలం యాదవ్, సత్యనారాయణ యాదవ్, మల్లికార్జున్, లింగం, హరిబాబు రెడ్డి, బాబురాజ్, సత్యనారాయణ రెడ్డి, అర్జున్,రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.



వందేమాతరం గీతాలాపన చేస్తున్న నాయకులు, విద్యార్థులు


రావల్‌కోల్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**మేడ్చల్, డిసెంబరు 17. ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావల్‌కోల్ గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి మహాపడి కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి మాలధారకులు ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేందర్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, దయానంద్ యాదవ్, జగన్‌రెడ్డి, భాగ్యరెడ్డి, హరత్‌రెడ్డి, శ్రీశైలం, నాయరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

**షాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** యువతి అదృష్టమైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. షాబాద్ మండల పరిధిలోని నాగర్కుంట గ్రామానికి చెందిన కావలి సత్తయ్య, సువర్ణ కూతురు ప్రత్యూష (20) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం రాత్రి భోజనం చేసి నిద్ర పోయారు. ఉదయం లేచి చూచేసరికి ప్రత్యూష కనపడలేదు. వెంటనే చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అమ్మాయి వెళ్ళి నప్పుడు వంటిపై బ్లాక్ కలర్ డ్రెస్, పర్పుల్ కలర్ ప్యాంట్ ధరించి ఉందని తెలిపారు. కోల ముఖం, చామనచాయ రంగు, తెలుగు మాట్లాడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవ రికైనా సమాచారం తెలిస్తే షాబాద్‌పోలీసులకు తెలియజేయాలని కోరారు.


అదృశ్యమైన కావలి ప్రత్యూష

## పాపిరెడ్డి గూడ గ్రామ ఉప సర్పంచిగా తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి

**కేశంపేట, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడా ఉప సర్పంచ్‌గా బి ఆర్ ఎస్ మద్దతు అభ్యర్థి తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డిని బుధవారం ఎన్నుకున్నట్లు ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు . ఎన్నికల అధికారులు నిర్వహించిన సమావేశంలో జ్యోతి నరేందర్ రెడ్డి మెజారిటీ వార్డు సభ్యులు మద్దతు పలకడంతో ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ నరహరి, గ్రామ వార్డు సభ్యులు కసబ్ జ్యోతి నరేందర్, అబ్బి శ్రీనివాస్, అబ్బి శ్మివిని, రామకృష్ణ, మాయదారి స్వప్న, ప్రవీణ్ కుమార్, కారంతోటి చిన్న నాయక్ లు పాల్గొన్నారు.


గురుకుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

## గురుకుల్ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని పురాతన గురుకుల్ విద్యాసంస్థలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు దాతలు సహకారం అందించాలని గురుకుల్ పరిరక్షణ సమితి కన్వీనర్ అంకం సురేశ్ కుమార్ యాదవ్ కోరారు. గురుకుల్‌లో బుధవారం జిపిఎస్ సమావేశం నిర్వహించగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పూర్వవిద్యార్థులు పాల్గొని అభివృద్ధి పనులపై చర్చించారు. ఈసందర్బంగా విద్యార్థులకు నిర్మిస్తున్న మరుగుదొడ్లకు తన వంతుగా గురుకుల్ పూర్వవిద్యార్థి (1983–85) కెఎల్‌ఆర్ నిర్మాణసంస్థ యాజమాని పద్మారెడ్డి టైల్స్ వేయిస్తామని హామీ ఇవ్వగా నిర్మాణ పనుల కోసం శ్రీఅంజనేయ రియల్ ఎస్టేట్ యాజమాని బిజిలి సదానందం 12 టన్నుల ఇసుక సరఫరా చేయడానికి ముందుకువచ్చారు. ఈసందర్బంగా జీపీఎస్ కన్వీనర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈసమావేశంలో గురుకుల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, జిపిఎస్ సభ్యులు కందకట్ల మాధవరెడ్డి, బి.సదానందం, బచ్చు నగేశ్‌కుమార్‌గుపప్తా, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక గురుకుల్ విద్యార్థుల కళల ప్రతిభ


జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో టీచర్లు స్నిగ్ద, వేణుగోపాల్

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నిర్వహించిన రంగోత్సవ ఉత్సవాలలో ఉప్పల్ తెలంగాణ సాంఘిక గురుకుల్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని ఉప్పల్ సాంఘిక గురుకుల పాఠశాలకు చెందిన 149 మంది విద్యార్థులు జాతీయ రంగోత్సవ పోటీల్లో పాల్గొనగా 38 మంది అంతర్జాతీయ స్థాయిలో పెయింటింగ్, కార్టూన్, మాస్క్ మేకింగ్, టాటూ, పెయింటింగ్ గ్రీటింగ్ కార్డ్, కాలేజ్ మేకింగ్, కరికేచర్ హ్యాండ్ రైటింగ్ విభాగాల్లో ఎంపిక అయ్యారు. ఈసందర్బంగా పాఠశాలలో విద్యార్థులు తాము అందుకున్న ప్రశంసాపత్రాలను ప్రదర్శించారు. విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయస్థాయికి ఎంపిక అయ్యేలా ప్రోత్సహించిన ఆర్ట్ ఉపాధ్యాయుని స్నిగ్ద, ప్రధాన ఆచార్యులు బి.వేణుగోపాల్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సర్కిల్ అవుషాపూర్ బీసీకాలనీకి చెందిన దొంకెని మంజుల (42) బుధవారం ఉదయం ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. కూతురు రిషిక లేచి చూసేసరికి మంజుల ఉరివేసుకొని ఉండటంతో కిందకి దించగా అప్పటికే మృతిచెందింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు మంజుల కులాంతర వివాహం చేసుకోగా భర్త వెంకటేశ్ కొన్ని సంవత్సరాల క్రితం చనిపోవడంతో టైలరింగ్ పనిచేస్తూ గత కొంతకాలంగా ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నది. మానసిక వేదనకు గురవుతూ జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మంజులకు కూతురు, కుమారుడు ఉన్నారని, మృతురాలి కూతురు రిషిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ షేక్ హీనా తెలిపారు.


మంజుల

# గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయాలి

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మొత్కుపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచు బి, అమృతమ్మ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

**కోట్‌పల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త;** గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్‌లోని స్పీకర్ నివాసంలో నూతనంగా కోట్‌పల్లి మండల పరిధిలోని మొత్కుపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచు కాంగ్రెస్ పార్టీకి చెందిన బి, అమృతమ్మ నారాయణలకు సూచించారు. రెండో విడుత గ్రామ పంచాయతీఎన్నికల్లో ఎన్నికైన సర్పంచు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ అయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా స్పీకర్, ప్రసాద్‌కుమార్ శాలువలతో సర్పంచు, ఉప సర్పంచు, వార్డు సభ్యులను శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. గ్రామాలల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలకు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి, వాహిద్‌మియా, సర్పంచు, అమృతమ్మ నారాయణ, ఉప సర్పంచు పి, మాధవరెడ్డి, మాజీ సర్పంచు పి, పాండురంగారెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, అమీర్‌పటేల్, సీఎచ్, ప్రభావతి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి, భీమయ్య, మొత్కుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి, భూపతిరెడ్డి, టి,బాల్‌రాజ్, బి, రామయ్య, టి, ప్రశాంత్, జి,రాజు, ఎస్, సురేష్, హైమాద్, బి,కిష్టయ్య, బి, సురేందర్, బి,విజయ్‌కుమార్,బి, రాంచంద్రి, మహేష్, ఎన్, రాజు, ముకుంద్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, జనార్ధన్‌గౌడ్, మల్లేశంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌ని జిహెచ్‌ఎంసిలో విలీనం చేయకండి

### బిజెపి నాయకుల డిమాండ్

**మేడ్చల్, డిసెంబరు 17. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్‌ఎంసిలో విలీనం చేయడం చేయడం సమంజసం కాదని, ఆ నిర్ణయాన్ని విరమించాలని కోరుతూ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ చంద్రప్రకాష్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ మున్సిపాలిటీ ఏర్పడి నాటి నుండి అభివృద్ధి జరుగలేదని, ప్రస్తుతం జిహెచ్‌ఎంసిలో విలీనం చేయడం వల్ల అభివృద్ధి పూర్తిగా ఆగి పోతుందని విచారం వ్యక్తంచేశారు. మేడ్చల్ ప్రాంతంలో చాలా చోట్ల వ్యవసాయం మీద ఆధారపడే వారు చాలామంది ఉన్నారని కార్మికులు, కర్షకులు, నిత్య కార్మికులు, కూలీలు, వెనుక బడిన వారు ఉన్నారని అన్నారు. విలీనం వల్ల అందరికి నష్టమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఏ విందంగా జిహెచ్‌ఎంసిలో విలీనం చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్,టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు భట్టు నాగేశ్వర్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి పోతుల హరిబాబు రెడ్డి, బీజెవైఎం జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి జకట ప్రేమ దాసు, నాయకులు థాత్రిక లక్ష్మణ్ వంజరి, చేర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, బండి విష్ణు గౌడ్, బొక్క సురేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దోసడి రామచంద్ర రెడ్డి, సాకారబోయిన వెంకటేష్, దగ్గు రాజు, గౌలికర్ మహేష్, అవినాష్ చారీ, జకట బాబు రాజు, రతన్ రాథోడ్, ఈశ్వర్ కురుమ, బొజ్జ వంశీధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, మామిళ్ళ నర్సింగ్ రావు, అర్జున్, గోపు నాగరాజు, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# పూడూరులో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

### విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు వీరే

**పూడూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త :** పూడూరు మండలంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.మండలంలో 75.74శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఈ సందర్బంగా మండలం పరిధిలోని మన్నెగూడ పోలింగ్ కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్,సాధారణ ఎన్నికల పరిశీలకుల అధికారి షేక్‌యాస్మిన్ భాషాలు వేరువేరుగా సందర్శించి పరిశీలించారు.ఇదిలా ఉండగా మండలం పరిధిలోని బాకాపూర్‌లో బస్వ మంజుల శేఖర్‌గౌడ్ బీ.ఆర్.ఎస్, దేవనోనిగూడలో యు.నిర్మల చిన్ననారాయణ కాంగ్రెస్,పుడుగుర్తిలో ఎం.మల్లమ్మమల్లేశం బి.ఆర్.ఎస్, రాకంచర్లలో కమ్లీబాయి పెంటయ్య కాంగ్రెస్,సిరిగాయపల్లిలో అంబటి రాజు కాంగ్రెస్,తిమ్మాపూర్‌లో లలిత బి.జె.పి,మేడికొండలో కుర్వ అనిత కాంగ్రెస్,చింతలపల్లిలో యశోద కాంగ్రెస్,మిట్టకంకల్‌లో రావుల గోపాల్ కాంగ్రెస్,కుత్బుల్లాపూర్‌లో సరిత శ్రీకాంత్‌రెడ్డి కాంగ్రెస్‌లు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు,కేరవెల్లిలో కాటం రాంచంద్రయ్య కాంగ్రెస్,గట్టుపల్లిలో బొల్లిపద్మ బీ.ఆర్.ఎస్,తిర్మల్లాపూర్‌లో అనూష మేఘరాజ్ స్వతంత్ర,రేగడిమామిడిపల్లిల్లో సి.భూపతిరెడ్డి కాంగ్రెస్,మంచన్‌పల్లిలో రాఘవేందర్ కాంగ్రెస్,మన్నెగూడ దరక్షణ్ తమ్మన్న కాంగ్రెస్, తుర్కఎన్కెపల్లిలో మంజుల కాంగ్రెస్,చీలాపూర్‌లో మరియమ్మ కాంగ్రెస్,కద్మూరులో కొమరబండ శివశంకర్ బీ.ఆర్.ఎస్,ఎన్కెపల్లిలో టి.దయాకర్ బీ.ఆర్.ఎస్,నిజాంపేట్ మేడిపల్లిలో జైపాల్‌రెడ్డి కాంగ్రెస్, గొంగుపల్లిలో ఎం.సత్యం కాంగ్రెస్, అగడిచిట్టంపల్లిలో యాదవరెడ్డి బీ.ఆర్. ఎస్,సోమన్‌గుర్తిలో వై.నర్సింలు బీ.ఆర్.ఎస్‌లు గెలుపొందనట్లు వివరించారు. కండ్లపల్లిలో పవిత్ర అబ్రహం కాంగ్రెస్,పెద్ద ఉమ్మెంతాల్‌లో జానకి సుభాష్,మీర్జాపూర్ వద్దె సుజాత మల్లేష్,మేడిపల్లి కలాన్‌లో టి.పల్లవిలు విజయం సాధించారు. పూడూరు, చెన్‌గోముల్,కంకల్ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల కౌంటింగ్ కొనసాగుతోంది.


మన్నెగూడలో ఓటు వేసేందుకు క్యూలైన్లో నిలిచి ఉన్న మహిళలు


పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాలో ఓటువేసేందుకు స్ట్రెక్చర్‌పై వెళుతున్న వృద్ధురాలు


పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాలో ఓటువేసినట్లు వేలును చూయిస్తున్న ఓటర్లు


చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ సేవా ప్రస్థానంపై కరపత్రాల పంపిణీ

**చేవెళ్ల, డిసెంబరు 17, ప్రభాతవార్త :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతి సేవలో వందేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని చేవెళ్ల వివేకానంద కళాశాల ఎబివిపి విద్యార్థులు బుధవారం చేవెళ్లలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా కరపత్రాలు పంచుతూ.. సమర్థ భారత నిర్మాణ భావనను ప్రజలకు వివరించారు. ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై రాజకీయాలకు అతీతంగా సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు. భారతీయ సంస్కృతి, సామాజిక సమరసత, స్వావలంబన, దేశభక్తి వంటి విలువలపై ప్రజలకు వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను వివరించడంతో పాటు సమాజంలో ఐక్యత అవసరమని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్బంగా వివిధ ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ, చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాలకు స్థానికుల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం

### కొత్తపేట సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్

**కేశంపేట, డిసెంబరు 17, ప్రభాతవార్త :** వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే స్తోమత లేని వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని కొత్తపేట సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీష్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాడెమోనీ అన్విక , తట్టేపల్లి శివకుమార్ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వం తరపున సహాయం అందించాలని గ్రామసర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్‌ను కోరారు. గ్రామ సర్పంచ్ విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే శంకర్ అన్వికకు 2 లక్షల యాభై వేలు, శివకుమార్‌కు 2 లక్షల యాభై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసిలను మంజూరు చేయించారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, గ్రామ సర్పంచ్ హైమావతి జగదీశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశ, సమాజ హితులు రిటైర్డ్ ఉద్యోగులు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** దేశానికి సమాజానికి మొట్టమొదటిహితులు ఎవరైనా ఉన్నారంటే వారు పదవీ విరమణ పొందిన ఉద్యోగులని ,వారు శేష జీవితంలో చల్లగా ఉండడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ తాలూకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామారావు, నందిగామ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, అదేవిధంగా పెన్షన్స్ తదితర విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎల్లప్పుడూ వారికి తగిన సమయంలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. దేశ సమాజ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ప్రజాపాలన తదితర అంశాలలో రిటర్మెంట్ ఉద్యోగుల పాత్ర కూడా వారి వారి స్థాయిలో ఉంటుందని ప్రభుత్వానికి కూడా అంతర్గతంగా ఎంతో మేలు చేసిన వారు కూడా ఉంటారని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన లాంఛనంగా బిపి పరీక్ష చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సరాపు జగదీశ్వర్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రామారావు నందిగామ సురేష్ కుమార్, కోశాధికారి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జనార్దన్, కృష్ణయ్య, పాండు శ్యామల రమాదేవి గఫార్ నాగేష్, వంగూరి గంగిరెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- -పరిగి నియోజకవర్గంలో 78.79 శాతం పోలింగ్
- -పూడూర్,మన్నెగూడలో పర్యటించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- -చౌడపూర్ లో ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పి బిఆర్.నాయక్

**పరిగి, డిసెంబరు 17, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో 3వ విడత సామాజిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.పరిగి నియోజకవర్గంలోని 5 మండలాలలో బుధ వారం సర్పంచ్, వార్డుమెంబర్ల స్థానాలకు ఎన్నికలు జరిగాయి..ఇప్పటికే 21 గ్రామపంచాయితీ లో సర్పంచులు, 309 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.పూడూర్ మండల కేంద్రం, మన్నెగూడ ప్రాంతాలలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సాదారణ ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ భాషా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.చౌడపూర్ మండలకేంద్రంలో పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ బి.ఆర్.నాయక్ పరిశీలించారు.పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు ఛేశామని, అభ్యర్థులు, ఓటర్లు అధికారులకు సహకరించారని తెలిపారు. పరిగి 86.72శాతం, కుల్కచర్ల 79.77శాతం , దోమ 75.31, చౌడపూర్ 78.54,పూడూరూ 75.72 శాతం పోలింగ్ నమోదు కాగా మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.. బి.ఆర్.ఎస్. దాదాపు 25నుఅంచి 30 వరకు గెలిచే అవకాశం, బిజెపి 10లోపు గెలిచే అవకాశం ఉంది.పరిగిమండలం మాదారం గ్రామంలో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ వర్గీయుల ఘర్షణ జరిగింది. పరిస్థితి ని పోలీసు వారిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.


పూడూర్ లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్


చౌడపూర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పి బి.ఆర్.నాయక్.

# గురుకుల పాఠశాలలో చదివే పిల్లలను పట్టించుకోరా

### ..బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి
### ..పాల్గొన్న శామీర్‌పేట మండల బిజెపి నాయకులు

**శామీర్‌పేట, డిసెంబరు 17, ప్రభాతవార్త :**
శామీర్‌పేటలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం శామీర్‌పేటలోని గురుకుల పాఠశాలను సందర్శించి బిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనీస సౌకర్యాలు కొరవడినట్లు, ప్రభుత్వం గురుకుల పాఠశాలను గాలికి వదిలేస్తున్నట్లు ఆయన విమర్శించారు. విద్యార్థులకు సరైన భోజనం అందటం లేదని, నాణ్యతగ ఉండటం లేదని, అన్నంలో (బియ్యంలోనూ) రాళ్లు వస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని అన్నారు. హాస్టల్ డైనింగ్‌లోనూ సరైన వసతులు లేవని, పరిశుభ్రత కూడ లోపించిందన్నారు. గురుకుల పాఠశాల, హాస్టల్‌ను చూశాక సమస్యలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. పడుకునే బెడ్లు సరిగ్గా లేవని, బాత్‌రూమ్స్ కూడ సరిగ్గా లేవన్నారు. గదులకు కనీసం వైట్ కలర్ కూడ వేయలేదని పాత గదులలా ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ పరికరాలు కూడ వైర్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థుల సమస్యలు పట్టించుకోవటం లేదని, తాను స్వంత కాలేజీలపైనే దృష్టి పెడుతారని వేలాది మంది విద్యార్థుల తన వెంట ఉన్నారని అంటారని ఆయన విమర్శించారు. పేద పిల్లలు, ప్రభుత్వ, గురుకుల పాఠశాలలో చదివే పిల్లలను పట్టించుకోరా అంటూ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రిన్సిపల్ రవి కుమార్‌ను విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, జిల్లా కార్యవర్గసభ్యులు బోయిని శివ, నాయకులు వరప్రసాద్‌రెడ్డి, మండల బిజెపి మాజీ ఉపాధ్యక్షులు డి.పవన్‌గౌడ్, మీడియా కన్వీనర్ పాక మల్లేశ్,గోపాలకృష్ణ, అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




శామీర్‌పేటలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, నాయకుల దృశ్యం